

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# ప్రభాతవార్త

శుక్రవారం 02 ఫిబ్రవరి 2024 పేజీలు : 04


# అభివృద్ధిని అడ్డుకున్న అధికార పార్టీ

- గుంతలమయమైన రోడ్లను బాగు చేయడానికి పోతే అరెస్టు చేశారు
- గోనుగుంట్ల సూర్యనారాయణ ఆవేదన




కారు దిగగానే గోనుగుంట్ల సూర్యనారాయణను చుట్టుముట్టిన పోలీసులు, గోనుగుంట్లను అరెస్టు చేస్తున్న పోలీసులు

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ధర్మవరంలో గుంతలమయమైన రోడ్లను సొంత నిధులతో అభివృద్ధి చేయాలని పోతే తనతో పాటు తన అనుచరులను నిర్ధాక్షిణ్యంగా అరెస్టు చేశారని మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు మెటీరియల్‌తో పాటు రోడ్డుపనులు చేసే యంత్రాలతో గోనుగుంట్ల ధర్మవరం రాగా పట్టణంలోకి రానివ్వకుండా పట్టణ శివారులోనే పోలీసులు అడ్డుకున్నారు. వాహనం దిగిన గోనుగుంట్లను పోలీసులు చుట్టుముట్టి గంటల తరబడి రోడ్డుపక్కన ఎండలోనే నిలబెట్టారు. నీడలోకి వెళదామని గోనుగుంట్ల డిఎస్‌పి శ్రీనివాసులుతో పదేపదే చెప్పినప్పటికీ ఆయన వినిపించుకోలేదు. డిఎస్‌పి ఆధ్వర్యంలో ముగ్గురు సిఐలు, ఐదుగురు ఎస్ఐలతో పాటు వందమందికి పైగా పోలీసు కానిస్టేబుళ్ళతో గోనుగుంట్ల సూర్యనారాయణను అడ్డగించారు. ఈ సందర్భంగా పోలీసులకు, గోనుగుంట్లకు మధ్య పెద్దఎత్తున వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి. రోడ్డుపనులకు పోలీసులకు సంబంధం ఏమిటని ఆయన నిలదీశారు. పట్టణంలో శాంతిభద్రతలకు బంగం వాటిల్లే ప్రమాదం ఉందని డిఎస్‌పి వాదించారు. మోకాలిలోతు గుంతలతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్న ప్రజల ఫిర్యాదుతోనే తాను తన సొంత నిధులతో గుంతలు పూడ్చేందుకు పూనుకున్నానని గోనుగుంట్ల వాదనకు దిగారు. రోడ్ల అభివృద్ధికి మూడూ విడతలుగా ఆర్అండ్‌బి అధికారులను అనుమతి కోరామని అయితే వారు స్పందించకపోవడంతో స్వయంగా ఎస్ఇని కలసి పరిస్థితి వివరించానన్నారు. బుధవారంలోపల ప్రభుత్వం రోడ్లను అభివృద్ధి చేయకపోతే గురువారం నుండి గుంతలు పూడ్చుకోవచ్చుని ఎస్ఇ చెప్పడంతోనే తాను వచ్చినట్లు ఆయన పోలీసులకు తెలిపారు. ఆ ప్రకారమే తాను ధర్మవరం వచ్చానని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో నాగలూరు నుండి యర్రగుంట్ల వైఎస్ఆర్ జంక్షన్ వరకూ రూ.20 కోట్లతో నాలుగులైన్ల రోడ్లు వేసినట్లు తెలిపారు. 2016లో ఆపని పూర్తయ్యిందని, నిబంధనల మేరకు ఆరోడ్డుకు మూడు సంవత్సరాలలోపు పీరియాడికల్ రెన్యూవల్ వేయాల్సి ఉందన్నారు. అయితే ప్రభుత్వం ఆ పని చేయకపోవడంతో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని ఆయన వాపోయారు. కనీసం గుంతలను కూడా పూడ్చలేదని ఆయన వాపోయారు. కాగా ఈ రోడ్డు అభివృద్ధికి రూ.4 కోట్లతో టెండర్ అయ్యిందని చెబుతున్న అధికారులు ఎందుకు రోడ్డు వేయలేదని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో రూ.20 కోట్లతో వేసిన 7 కిలోమీటర్ల ఈ రోడ్డుకు ఇప్పుడు రూ.4 కోట్ల కేటాయింపు ఏ పాటికని ఆయన నిలదీశారు. అయితే రాష్ట్రంలోని కాంట్రాక్టర్లకు ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని అందువల్ల ప్రభుత్వ కాంట్రాక్టు పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెలిపారు. ఇందులో భాగంగానే ధర్మవరంలో రోడ్డు వేసేందుకు కూడా ఆ కాంట్రాక్టర్ ముందుకు రాలేదని ఆయన స్పష్టం చేశారు. అందువల్లనే తాను గుంతలు పూడ్చేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. రోడ్లలోని గుంతలు పూడ్చితే తనకు మంచిపేరు వస్తుందన్న భయంతో స్థానిక ఎంఎల్ఏ పోలీసుల ద్వారా రోడ్డు పనులను అడ్డుకున్నారని వాపోయారు. ఇదే రోడ్డుపనులకు ఎంఎల్ఏ భూమిపూజ చేస్తున్నారన్న విలేకర్ల ప్రశ్నకు గోనుగుంట్ల సమాధానం ఇస్తూ ఎన్నిరోజుల్లో రోడ్డు పనులు పూర్తవుతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. తనకు అవకాశం ఇస్తే మూడు రోజుల్లో గంతలన్నీ పూడ్చుతానని ఆయన బరోసా ఇచ్చారు. ధర్మవరం పోలీసులు ఎంఎల్ఏ కనుసన్నల్లో పనిచేస్తున్నారని ఆయన వాపోయారు. ఎంఎల్ఏ మాటే ఇక్కడ శాశనంగా ఉందని ఆయన తెలిపారు. అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకుని రూ. నాలుగు వేల కోట్లను అక్రమంగా దోచుకున్నారని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం రాగానే ఎంఎల్ఏ చేసిన అక్రమాలతో పాటు సహకరించిన అధికారులపై సిట్ ద్వారా విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎంఎల్ఏ అవినీతి-అక్రమాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్ళగా అక్కడ అపాయింట్‌మెంట్ రాకుండా అధికారపార్టీ వారు అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. అధికారులు కొంత సమయం కోరడంతో తాను మిన్నకున్నానని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. త్వరగా రోడ్డు పనులు వేయకపోతే తిరిగి తాను గుంతలను పూడ్చేందుకు జనంతో కలసి వస్తానని ఆయన తెలిపారు.

## జాగ్రత్తలు పాటించాలి..

# రోడ్డు ప్రమాదాలు నివారించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి




జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలు నివారించేందు కోసం జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న కెఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల వద్ద జాతీయ రహదారి భద్రతా మాసోత్సవము సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయరహదారి భద్రతా మాసోత్సవాలు నెల రోజులపాటు నిర్వహించడం జరుగుతోం దన్నారు. ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు అతివేగంగా డ్రైవ్ చేయడంజరుగుతోందన్నారు. రహదారి భద్రతపై జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, ఆర్డిఓ జి.వెంకటేష్, డిటిసి వీర్రాజు, ఐ అండ్ పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, ఆర్ అండ్ బి ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, రహదారుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలి



నివేశ స్థలం పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



హౌసింగ్ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**పుట్టపర్తిరూరల్ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో 26,000 ఇల్లు మంజురైనాయని నిర్మనాలను త్వరితగతిన పూర్తి చెయ్యలని గృహని ర్మాణ శాఖ అధికారులను శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యల యంలో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జగనన్న ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. సమయం లేదని రెండు నెలల వ్యవధిలో నిర్మాణ పనులలో ప్రగతి చూపాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న, పునాదులకే పరిమితమైన నిర్మాణల గురి ంచి అడిగి తెలుసుకున్నారు. వాటి పూర్తి అవ్వడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పిడి చంద్రమౌళిరెడ్డి, నియోజక వర్గస్థాయి డిఈలు, ఎఈలు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న జాతియ రహదారి 342 ఏర్పాటులో ఇల్లు కోల్పోయిన బుక్కపట్నం మండలం, సిద్ధరాంపురం సచివాలయ పరిధిలోని చంద్ర యునిపల్లి గ్రామస్తులకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నివేశ స్థలం పట్టాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వ హయాంలో నియోజ కవర్గ ంలో 26వేల ఇల్లు మంజూరు చెశామన్నారు. 148గ్రామాల్లో సిమెంటు రో డ్లు, 68 నూతన సచివాలయ భవనాలు నిర్మించామని, విలేజ్ క్లినిక్ భవనా లు, మూడు జాతీయ రహదారులు మెదలగు అభివృద్ధి కార్యక్ర మాలు జరిగాయని తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పాల్గొన్నారు. గురువారం విజయవాడ సెక్రెటరియేట్ నుండి రెవెన్యూ, రీ సర్వే, మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూముల, స్త్రీశిశు సంక్షేమ, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్, ఆరోగ్యం, వైద్యకుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, పిఆర్‌డి, ఎన్ఆర్ఇజిఎస్‌లో కరువు మండలాల్లో వేతన ఉత్పత్తి, త్రాగునీరు, ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు, తదితర వాటిపై ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు డిఎంఅండ్‌హెచ ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ తిపేంద్రనాయక్, ఐసిడిఎస్‌పిడి లక్ష్మికుఆమరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణయ్య, తహశీల్దార్ అనుపమ, సిపిఓ విజయ్‌కుమార్, డిపిఓ విజయ్‌కుమార్, డిఇఓ మీనాక్షి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కలెక్టర్ ఛాంబర్ నందు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి సి.వెంకట బ్రహ్మాం, అధ్యక్షులు బి.క్రిష్ణమీనన్, సంయుక్త కార్యదర్శి హెచ్.శేఖర్ నాయక్, జిల్లా కోశాధికారి ఎస్.ముస్తఫ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్‌లో టిడిపిలోకి భారీగా వలసలు

- మాజీ మంత్రి పల్లె సమక్షంలో చేరిక



పార్టీలో చేరిన వారితో పల్లె

**అమడగూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దాదాపు 50 కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో గురువారం టిడిపి లో చేరారు. గ్రామంలోని వారపుసంత కూడలి వద్ద ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ బహిరంగసభలో పూలు కుంటపల్లి, నిలువురాతిపల్లి, జెకెపల్లి గ్రామాలకు చెందిన పలు కు టుంబాలు తేదేపాలో చేరారు. వారికి మాజీ మంత్రి పల్లె రఘు నా థరెడ్డి కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం పల్లె మా ట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా దేశంలో మొద టి స్థానంలో వుందన్నారు. ఒకే ఒక ఛాన్స్ అంటూ తెలుగు వారిని అది. క పన్నులతో నిండా ముంచేశారన్నారు. భవిష్యత్తు ఆలోచన లేని నాయకు న్ని ఎన్నుకుంటే రాష్ట్ర ప్రజలకు ఏమి జరిగిందో ప్రజలందరికి తెలిసిపోయి ందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి పార్టీని ఇంటికి పంపడానికి సిద్ధంగా వున్నారని ముఖ్యంగా ఆడపడచులు సిద్ధంగా వున్నారన్నారు. మద్యపానం పూర్తిగా నిషేధిస్తామని ఏ రాష్ట్రంలో లేని మద్యాన్ని తమ సొంత పరిశ్రమల్లో తయారు చేయించి మద్యం సేవించే వారి జీవితాలతో చెలగాట మాడుతున్నారన్నారు. సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలను దోచుకుంటున్నారన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్ష నాయకుడు గొంతు విప్పి మాట్లాడితే వారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరింపులు జైలుకు పంపడం జరుగుతున్నాయని టిడిపి నాయకులు, కార్యకర్తలను భయ బ్రాంతులకు గురిచేస్తున్న ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తేలేదన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మరో దఫా ఎన్నికై మనందరి జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. ప్రతి నాయకుడు, కార్య కర్త సైనికునిలా పనిచేస్తూ తేదేపా గెలుపుకు పాటుపడాలని ఆయన పేర్కొ న్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ పులివెందుల పార్థసారధిరెడ్డి, పార్ల మెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధికారప్రతినిధి కాలేనాయక్, జాకీర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామా ంజులనాయుడు, జనసేన జిల్లా సెక్రటరీ అబ్దుల్లా, రాష్ట్ర వడ్డెర్ల సెక్ర టరీ అంజనప్ప, రాజారెడ్డి, భారత్ గ్యాస్ ఈశ్వర్‌రెడ్డి, ఒంటూరు ఆదినారా యణరెడ్డి, మూర్తి, బోడెప్ప అలియాస్ వెంకటరమణ, వడ్డెర్ల సంఘం అధ్య క్షులు కిష్టప్ప, మాజీ ఎంపిపి రామచంద్ర, చలమయ్య, కుమ్మర రెడ్డప్ప, భాస్కర్, నారాయణస్వామి, ఆర్ ఎంపి డాక్టర్ రవిప్రసాద్, రెడ్డప్ప, డైరీ శీనా, ప్రభా కర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్‌బాష, ఎంఎస్ జయప్ప, గంగిరెడ్డి, చలపతి, నాగరాజు, చంద్ర, రమణ, నారాయణస్వామి, కృష్ణ మూర్తి, రామకృష్ణ, ఆది, ముత్తప్ప, గోపాల్, రాజు, లక్ష్మీపతి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల సాక్షిగా

# గోనుగుంట్ల కారుపై వైసిపి మూకల రాళ్ళు

- ఉద్రిక్తంగా మారిన గోనుగుంట్ల అరెస్టు



పోలీస్ స్టేషన్‌లో గోనుగుంట్ల సూర్యనారాయణ



నేలపై కూర్చున్న గోనుగుంట్ల




గోనుగుంట్ల అరెస్టుకు సిద్దంగా ఉన్న పోలీసులు

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ అరెస్టు సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది. కనీసం పట్టణంలోకి కూడా పోనివ్వకుండా ఆయనను పట్టణ శివారులోనే పోలీసులు అడ్డుకున్నారన్న వార్త వ్యాపించడంతో పెద్దసంఖ్యలో గోనుగుంట్ల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతం కేకలు, పోలీసుల, ఎంఎల్ఏ వ్యతిరేక నినాదాలతో మారుమ్రోగింది. దాదాపు రెండు గంటలపాటు పోలీసులు గోనుగుంట్లకు నచ్చచెప్పినా, హెచ్చరించినా పట్టువీడకపోవడంతో ఎట్టకేలకు అరెస్టు చేసేందుకు సన్నద్ధం అయ్యారు. దీన్ని గమనించిన అభిమానులు గోనుగుంట్లకు చుట్టూ వలయంగా ఏర్పడి పోలీసులను దగ్గరికి రానీకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పెనుగులాటలో పలువురు గాయాలపాలయ్యారు. డిఎస్‌పి శ్రీనివాసులుకు కూడా స్వల్పంగా గాయం కావడం గమనార్హం. గోనుగుంట్ల అరెస్టుకు పోలీసులు చాలాసేపు విఫలయత్నం చేశారు. చివరకు కార్యకర్తలను పక్కకు ఈడ్చిపారేసి గోనుగుంట్లను కారులోకి ఎత్తుకపోయారు. కారును ముందుకు కదలనీయకుండా అడ్డంగా ఇతర కార్లను అడ్డుపెట్టిన కార్యకర్తలు పోలీసులతో పెద్ద పోరాటం చేశారు. గోనుగుంట్ల సూచనలతో పోలీసుల వాహనంకు దారి ఇచ్చారు. గోనుగుంట్లతో పాటు పలువురిని ద్వితీయ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించి 4 గంటలపాటు ఉంచారు. అనంతరం వారిని పూచీకత్తుపై విడుదల చేశారు. అభిమానించే నాయకునికోసం చిత్తశుద్దితో పనిచేసే కార్యకర్తలు ఉండడం ఆ నాయకునికి గర్వకారణం.

**అనంతపురంలోనే గోనుగుంట్ల అరెస్టుకు విఫలయత్నం :**

గోనుగుంట్ల సూర్యనారాయణను ధర్మవరం రానీయకుండా అనంతపురంలోనే గోనుగుంట్ల నివాసంలోనే గృహనిర్బంధం చేయాలన్న పోలీసుల సంకల్పం నెరవేరలేదు. ఇంటివద్దకు వెళ్ళిన పోలీసుల కళ్లుకప్పిన గోనుగుంట్ల ధర్మవరం వచ్చేశారు. దీంతో పోలీసులు ఖంగుతిన్నారు.

**గోనుగుంట్ల కారుపై వైసిపి మూకల రాళ్ళు :**

గోనుగుంట్లను అరెస్టుచేసి తీసుకపోతున్న పోలీసుల కాన్వాయ్‌పై వైసిపి మూకలు రాళ్లు విసిరారు. కళాజ్యోతి సర్కిల్‌లో రోడ్డు పక్కన ఎంఎల్ఏ సమావేశం జరుగుతున్న సమయంలోనే గోనుగుంట్లను అరెస్టు చేసి తరలిస్తున్న వాహనం అక్కడకు చేరుకుంది. దీన్ని గమనించిన అక్కడే ఉన్న వైసిపి మూకలు ఆ కారుపైకి రాల్లు విసిరారు. గోనుగుంట్లను తరలిస్తున్న కారు వెనుక వస్తున్న కార్లపైకి ఈ రాళ్ళుపడడంతో ఇద్దరు గోనుగుంట్ల వర్గీయులు గాయపడ్డారు. ఒక కారు అద్దలు కూడా పగిలాయి. ఈ సంఘటనపై వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు తిరస్కరించారు. దీనిపై ప్రైవేటు కేసు నమోదు చేయాలని గోనుగుంట్ల వర్గం నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగనందుకు పోలీసులతో పాటు గోనుగుంట్ల వర్గం ఊరిపి పీల్చుకున్నారు. ఈ సంఘటనతో గోనుగుంట్లకు పెద్దఎత్తున పట్టణ ప్రజల మద్దతు లభించినట్లయ్యింది. వారు రోడ్డు వెయ్యరు... వేసేవారిని వేయనివ్వరు.. అంటూ పలువురు అనుకోవడం వినిపించింది.

# మరోమారు సీఎంగా జగన్‌ను చేసుకుందాం

- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సోషియల్ మీడియా కార్యకర్తలతో ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రంలో 175 స్థానాలు గెలిపించుకుని మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా ముఖ్యమంత్రి జగన్ పాలనలో పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హతప్రామాణికంగా ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. జిల్లాకేంద్రమైన అనంతపురంలో సైతం గతంలో ఎన్నడూ లేని రీతిలో రూ.1045 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న సీఎం జగన్ సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా కార్యకర్తలపైనే ఉందన్నారు. ప్రజలంతా జగన్‌వెంట ఉన్నారని, దీనిని ఓర్వలేని ప్రతిపక్షాలు ఓటమి భయంతో సోషల్ మీడియా వేదికగా విషం చిమ్ముతున్నాయన్నారు. వీటిని ఎదుర్కొని వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా సైనికులపైనే ఉందన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో మరోమారు వైసీపీ జెండాను ఎగురవేసేందుకు తాము సిద్ధమని నినదించారు. కార్యక్రమంలో నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు నరేంద్రనాథ్‌రెడ్డి, ఐటి విభాగం రీజనల్ అధ్యక్షులు మంజునాథ్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి కన్వీనర్ గోళ్ల శ్రావణ్‌రెడ్డి, కో కన్వీనర్లు రాజు, జీలాన్ బాషా, సాయిప్రసాద్‌తోపాటు పెద్ద ఎత్తున సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ బిడ్డను మరొకమారు ఆశీర్వదించండి..!

## - ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించిన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
## - చిన్నకౌకుంట్ల, మైలారంపల్లి, రాచేపల్లిలో 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ'



బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



గ్రామస్థులను నమస్కరించి పలుకరిస్తున్న ఎమ్మెల్యే

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మీ బిడ్డ అయిన నన్ను మరొకమారు ఆశీర్వదించి గెలిపించి మీకు సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ఉరవకొండ ఎమ్మె ల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ కోరారు. పెద్ద కౌకుంట్ల పం చాయతీలోని చిన్నకౌకుంట్ల, మైలారంపల్లి, రాచేపల్లి గ్రామాల్లో గురువారం రెండవ రోజు ఎమ్మెల్యే 'బాబు షురిటీ-భవిషత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ టీడీపీ- జనసేన కుటమిను చూసి జగన్‌కు భయం పట్టుకుం దన్నారు.

అందుకే రాష్ట్రంలో ఎమ్మెల్యేలను ఒక నియోజక వర్గం నుండి మరొక నియోజకవర్గా నికి బదిలీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అబి .వృద్ధి అటకెక్కిం దన్నారు. జగన్ ప్రభుత్వానికి ప్రచార ఆర్భాటం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరి ంచాలన్న తపన లేదన్నారు. నియోజకవర్గంలో సమస్య లు ఎక్కడి వక్కడ వెక్కిరిస్తున్నా యని హంద్రీనీవా డిస్ట్రిబ్యూ టరీలు, పిల్ల కాలు వలు, బిడ్జీల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. 890 కోట్ల రూపాయల వ్యయంతో టీడీపీ ప్రభుత్వంలో తాను తీసుకొచ్చిన 50వేల ఎకరాలకు సాగునీటిని అందించి నియోజక వర్గాన్ని సస్యశామలంచేసే సామూహిక బిందు సేద్యం పథకాన్ని నిర్వీర్యం చేశారని వాపోయారు. ఎత్తిపోతల పథకా లు ఆగిపోయాయని ఉపాధి మార్గం లేక అనేకమంది పొట్ట చేతబట్టుకొని నగరాలకు వలస పోతున్నారన్నారు. త్వరలో ఎన్నికల జరుగుతున్న వేళ అరకొర టీచర్ పోస్టుల భర్తీకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రి మండలిలో తీర్మాణించారని విమర్శి ంచారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంపద సృష్టించబడి ప్రజలం దరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నా విజన్ కల్గిన చంద్రబాబుతోనే అది సాధ్య మన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు ఉన్నారు.

# చౌడేశ్వరీ దేవిని దర్శించుకున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు



అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

పట్టణంలోని 9వ వార్డులో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి పంచమ జ్యోతుల మహోత్స వం సందర్భంగా గురువారం ఏపిఐఐసి ఛైర్మెన్, వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా అమ్మవారికి ఉదయాన్నే అర్చకులు గంగపూజ, పంచా మృతాబిషేకం, కుంకుమార్చన, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు తదితర పూజలు చేపట్టారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిం చా రు. నేడు తెల్లవారు జాము నుండే అమ్మవారి పంచమ జ్యోతులను పట్టణంలో పురవీధుల్లో ఊరే గింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యు లు పేర్కొన్నారు. ఈ పంచమ జ్యోతుల మహోత్స వంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి కాలవ :** పట్టణంలోని చౌడేశ్వరీ దేవి అమ్మవారి పంచమజ్యోతుల మహోత్స వం ప్రారంభం కావడంతో అమ్మ వారిని గురువారం సాయంకాలం మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెదేపా శ్రేణుల తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, డి.హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమ ంతరెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతోనే బలోపేతం సాధ్యం... కాలవ



తెదేపా కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలవ.

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

పట్టుదల ఉంటే రాజకీయంగా బలహీనంగా ఉన్న గ్రామాలను కూడా బలోపేతం చేయడం సులువుగా సాధ్యమవుతుందని మాజీ మంత్రి, తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని ఆయన నివాసంలో డి.హీరేహాళ్ మండల తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డితో కలిసి హెచ్.ఎస్. తాండాలోని వైకాపాకు చెందిన 10కుటుంబాల వారిని కండువాలు వేసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పలు రకాల వదంతులు రావడం సర్వసాధారణమని తాను ఎంపిగా వెళ్తానని వస్తున్న ప్రచారాన్ని ఎవరఉ నమ్మకూడదని ఆయన తెదేపా కార్యకర్తలకు,నాయకులకు సూచించారు. తాను రాయదుర్గం నియోజకవర్గం నుంచి శాసనసభకు శాసనసభ్యులుగా పోటీ చేయడం ఖాయ మని, ఇందులో ఎలాంటి మార్పు ఉండదని తెదేపా కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను మీతో నే ప్రయాణం చేస్తానని ఇందులో ఎలాంటి సంశయం లేదని మీరు తనకు, పార్టీకి అండగా ఉంటూ తమ వంతు సహకారం అందించాలని ఆయ న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మరో 15ఏళ్ల పాటు తాను రాయదుర్గం లోనే ఉంటానని, అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని తన ను మన నాయకుడు చంద్రబాబు నాయుడు పంపించాడని తెదేపా శ్రేణు లకు కాలవ గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్ర మాలను తాను గెలిచాక పూర్తి చేసానతనని అభివృద్ధికి మీ వంతు సహకారం అందించా ల్సి న అవసరం ఎంతై నా ఉం దని మన నాయకుడి ఆదేశాల ను తూచా తప్పకుండా మన మందరం పాటిద్దామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే తన సంకల్పమని దానికి తమ అధినేత పార్టీ అధ్యక్షులు వారి ఆశీస్సు లు మెం డుగా ఉంటాయని మన అధినేతను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సి న బా ధ్యత మన ందరిపై ఉందని కాలవ చెప్పారు. పార్టీ శ్రేణులు ఎవరూ ఎలాంటి అను మానాలకు తావివ్వ రాదని రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచేది, గెలిచేది తానే అని ప్రకటించారు. తెదేపాలో చేరిన వారిలో సంజు నాయక్, డి.తిప్పే స్వామినాయక్, డి.నాగరాజు నాయక్, డి.కృష్ణ నాయక్, డి.రామల్లి నాయక్, డి.మంజునాయక్, డి.ధంజు నాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటి సిలు మొండి మల్లికార్జున, గంగా ధర, హేమ్లానాయక్, మకాసి వెంకటేశులు, తండాకు చెందిన పలువురు తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

# హంపీ ఉత్సవం.... ఆకట్టుకున్న విజయనగర వసంత వైభవం కళా ప్రదర్శన



హంపీ ఉత్సవాల్లో భాగంగా హొస్పేటలో జరిగిన విజయనగర వసంత వైభవం కళా ప్రదర్శన

బళ్లారి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త; హంపీ ఉత్స వం-2024కు హొస్పేట నగరం ముస్తాబయ్యింది. నగరంలోని ప్రముఖ రోడ్లు, సర్కిళ్లలో దారి పొ డుగుతా విద్యుత్ దీపాలంకరణతో వెలుగులు సంతరించు కున్నాయి. హంపీ ఉత్స వానికి ప్రజలకు ఆహ్వానం పలుకుతూ నగరంలోని పలుచోట్ల వీడియో క్లిప్పింగులతో కూడిన డిజిటల్ తెరలను ఏర్పాటు చేసి హంపీ ఉత్స వం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజలకు ఆహ్వానం పలుకుతున్న దృశ్యాలు ప్రజల్ని ఆకట్టుకున్నాయి. పలుచోట్ల హంపీ ఉత్స వానికి స్వాగతించే ఫ్లెక్సీ లు, బా ్యనర్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. హంపీ ఉత్స వం ముందస్తుగా గు రు వారంనాడు హొస్పేట నగరం లోని వడకరాయ దేవస్థానం వద్ద వసంత వైభవం ఊరేగింపు కళా ప్రదర్శనకు స్థానిక ఎమ్మెల్యే హెచ్. ఆర్.గవియప్ప శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందకు పైగా కళాబృం దాలు విశిష్టమైన వేషధారణతో తాము ప్రదర్శించే కళా ప్రదర్శనలు చేసుకుంటూ ప్రదర్శనలో పాల్గొనడం విశేషం. గొరవయ్యల నృత్యం, లం బాడీ మహిళల నృత్య ప్రదర్శన, కంశాళే, కరడిమజలు, మహిళా వీరగాసే, జాంజ్‌మేళా, ఖడ్గవ రసే. నె మలినృత్యం, కీలుగుర్రం ప్రదర్శన, నాదస్వ రం, డోలు ప్రదర్శన, పగటి వేషగాళ్ల ప్రదర్శన, తదితర కళా బృం దాలు ప్రదర్శనలో పా ల్గొనా యి. భువనేశ్వరి చిత్రప టా న్ని అలంకరించిన ట్రాక్టర్ లో ఉంచి జిల్లా స్టేడియం వరకు ఊరేగింపుగా తీసు కెళ్ల డం కనిపించింది. విజయ నగ ర జిల్లాధికారి ఎం.ఎస్.ది వాకర్, జెడ్పీ సీఈఓ సదాశివప్రభు, ఎ.సి.మహ్మద్ ఆలీఅక్రమ్‌షా, తహసీ ల్దార్ విశ్వజిత్‌మెహరా, కన్నడ-సంస్కృతిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిద్ధలింగేష్‌రంగన్ననవర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎపి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి




కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో నరేష్‌కుమార్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో

ఒక కేసు విషయంలో ధర్మవరం కోర్టుకు హాజరై తదనంతరం ధర్మవరం ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం గురించి, రెడ్ల గురించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ధ ర్మవరం నియోజకవర్గం నాకు సొంత నియోజకవర్గమైన వ్యాపారం నిమిత్త ం, ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం బలోపేతం కోసం రాష్ట్రంలో పర్యటనలు చేస్తూ ధర్మవరం నియోజకవర్గానికి, నా సొంత మండలం తాడిమర్రికి దూరం ఉం టున్నాను. ఎప్పటికప్పుడు ధర్మవరం నియోజక వర్గంకు సంబంధించిన రాజ కీయాలను ముఖ్యంగా కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని సోషల్ మీ డియాలో అనుసరిస్తుంటాను. రాష్ట్ర ంలో ఏ ప్రాతానికి వెళ్లిన మీ ఎమ్మె ల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజల దగ్గరికి గుడ్ మార్నింగ్ అంటూ వెళ్ల డం గురించి అని అంటుంటారు. అలాంటి సమయంలో చాలా సంతో షంగా ఉంటుంది. చాలా రోజుల త ర్వాత వెంకటరామిరెడ్డిని కలు సుకోవడం ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి ఎంపిపి పాటిల్ భువనేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ - బిజెపి నేత కనంపల్లి చిరంజీవిరెడ్డి



కనంపల్లి చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

దేశంలో ప్రజా సంక్షేమానికి దేశ అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ కేంద్ర బడ్జె ట్‌లో ప్రాధాన్యత కల్పించారని బిజెపి సీనియర్‌నేత అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి కొనియాడారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ.. దేశంలో పేద మహిళలు, యువత అన్నదాతల ఆశ లు ఆకా ంక్షలకు అనుగుణంగా సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పేదల ందరికీ సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో గృహ నిర్మాణా నికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. వలసలు నివారించేందుకై ఉపాధిహామీ పథకానికి బడ్జెట్‌లో అత్యదిక ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. మరోమారు ప్రజా మద్దతు దేశ అభివృద్ధిని చూసి దేశమంతా, ప్రజ లంతా రానున్న ఎన్నికల్లో కేంద్రంలో అధికార ంలోకి తీసుకొచ్చేందుకు సిద్దంగా ఉన్నార న్నారు. రాష్ట్రంలో కూడా బిజెపినే అధికా ర పార్టీకి ప్రతా ్యమ్నాయం అన్నా రు. ప్రజా సంక్షేమ అభివృద్ధికి బడ్జెట్‌లో అత్య ధిక ప్రాధాన్యత కల్పించిన ప్రదాని మోదీ కేంద్ర మంత్రి నిర్మలా సీతారా మన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు.

# యుటిఎఫ్ రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ గేయానంద్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయాంద్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సి న ఆర్థిక బకాయిల కోసం జిల్లా యుటి ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గోవిందరాజులు లింగమయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్లప్రభుత్వం చాలా మొండి వైఖరితో నిర్లక్ష్య ధోరణితో ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరి వీడనాడి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతోకానీ నాయకులతో కాని చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా ధ్య క్షులు రామప్ప, జిల్లా కోశాధి కారి రాఘవ ేంద్ర, జిల్లా కార్యదర్శిలు హనుమంతరెడ్డి, అర్జున్, రవి కుమార్, రఘు రామయ్య, సంజీవ్‌కు మార్, శేఖర్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో ఇంటి వద్దకే పథకాలు

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వైసిపి పాలనలో ఇంటి వద్దకే సం క్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రె డ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 25 వ వార్డులో గురువారం ఆయన రెండవ రోజు పర్యటించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే వార్డులో ప్రతి ఇం టికి వెళుతూ ప్రజలను ఆప్యాయం గా పలుకరిస్తూ వారికి ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరిం చడ ంతో వార్డులో నెలకొన్న సమ స్య లను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించా రు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు వైకాపాను గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు జబ్బార్, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - అనంతపురం రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి



గ్రామస్తులతో మాట్లాడుతున్న రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల దృష్ట్యా గ్రామా ల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్ర మాలకు పాల్పడినా చట్ట వ్యతిరేక కార్యాక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపు రం రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని పి.జలాలపురం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఎన్నికల్లో ఎటువంటి నిబంధనలను పాటించాలి, అనవసరంగా గొడవలకు దిగరాదని హెచ్చరి ంచారు. ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఆయన వెంట సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్, ఎస్ఐ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

## - మరోమారు వైసీపీకి అండగా నిలవండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



అభివృద్ధిని వివరించే పాంప్లెట్లను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే అభివ ృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమ వుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ వైకాపా కార్యక్రమంలో భాగంగా నగరంలోని 9, 10, 11 డివిజన్ల పరిధిలో గురువారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి 56 నెలల కాలంలో నగరంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఖర్చు చేసిన నిధులను బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో తాము ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను విశ్వసించి మీరంతా అండగా నిలిచారన్నారు. మీ నమ్మకాన్ని వ మ్ము చేయకుండా నగరంలో రూ.2,304 కోట్లను ప్రజా సంక్షేమానికి నేరుగా ప్రజల అకౌంట్లలోనే జమా చేశామన్నారు. అదే విధంగా నగర అభివృద్ధికై రూ.1045 కోట్లు ఖర్చు చేసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు అర్బన్ హెల్త్ భవనాలతోపాటు మౌలిక వస తుల కల్పనకు చేప ట్టామ న్నారు. మరోమారు రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమ పాల న కొనసాగా లంటే వైసీపీకి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాల ని ప్ర జల కు సూచించారు. ఐదేళ్ల పాటు ప్రజలకు కని పించని ప్రతిపక్షనేతలు నేడు ఎన్నికలు సమీపిస్తున్న తరు ణంలో అన్ని పార్టీలు ఏకమై మీ ముందుకు కల్లిబుల్లి మాట లతో వస్తున్నారని వారు చెప్పే మాటలను విశ్వసించవద్దని తెలిపారు. మీ కళ్లముందు జగన్‌పాలనలో జరు గుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని పేర్కొన్నారు. కార్య క్రమంలో పెద్దఎత్తున వైసీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న వైసీపీ మ ండల ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి రామాంజినేయులు

## - బాలల బీమా చెల్లించిన ఎంపిటిసి భర్త తోపుదుర్తి రామాంజినేయులు



:కెజిబివి పాఠశాల విద్యార్థులకు బాలల భీమామండల ఎంఈఓ ద్వారా అందిస్తున్న దృశ్యం



ఎస్‌టి కాలనీ విద్యార్థిని, విద్యార్థులకు బాలల భీమా హెడ్ మాస్టర్‌కు అందజేస్తున్న దృశ్యం

కూడేరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాజకీయ నాయకుడుగానే కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు మరింత చేరువైన మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి ఎంపిటిసి భర్త తోపుదుర్తి రామాంజినే యులు మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని కూడేరు కెజిబివి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠశాలలో ఉన్న మొత్తం విద్యార్థులకుగాను బాలల భీమా మొత్తాన్ని అందజేశారు. అలాగే ఎస్‌టి కాలనీలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బాలల బీమా ఒక్కొక్కరికీ ఐదు రూపాయలు చొప్పున రెండు పాఠశాల విద్యార్థులకు బాలల భీమా అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే నియోజ కవర్గం ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జ్ యువ నేత ప్రణయ్‌రెడ్డి, ఆదేశాల మేరకు, మండల ఎంపిపి నారాయణరెడ్డి సూచనల మేరకు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బాలల భీమా అందజే సినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. కెజిబివి పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ఇ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవ్‌కి బాలల బీమా మొత్తం అందజేశారు. అలాగే ఎస్టీ కాలనీలో ఎలిమెంటరీ పాఠశాలను ఆయన సందర్శించి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు కూడా హెచ్‌ఎం శాంతి, టీచర్లు రాధా, ఉమామహేశ్వరి, విద్యార్థుల ఆధ్వర్యంలో బాలల భీమా అందజేశారు.

# పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు

## ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు



బహుమతులను అందిస్తున్న దండు శ్రీ నివాసులు



అవార్డు అందిస్తున్న ద్విసభ్య కమిటీ సభ్యులు

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా మన టిడిపి యాప్ ద్వారా పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని అందులోభాగంగా నియోజకవర్గంలో టాప్‌లో నిలిచిన హర్ష వర్దన్‌కు నవీన్‌కుమార్‌కు గురువారం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానయుడులు, అలాగే వెస్ట్ నర్సా పురంలో తెలుగు యువ త రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు చేతులు మీదుగా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి పంపిన సైకిల్ బహుమతిని, పార్టీజెండాను వారికి అందజేశారు. మన టిడిపి యాప్ ద్వారా ఎప్ప టికప్పుడు పంపించే సమాచారాన్ని ప్రజలకు పంపించి తెలుగు దేశం పార్టీ కృషికి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సా హక బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్; మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆ దినారాయణ, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి పరుశురామ్, బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బండి పరుశురామ్, బెస్త నారాయ ణస్వామి, రంగస్వామి, దండు సతీష్‌రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ మెడికల్‌షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



మెడికల్ షాపును ప్రారం భిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పట్టణంలోని 60 అడుగల రోడ్డు అపోలో ఫార్మసి పక్కన నూ తనంగా ఏర్పాటు చేసిన గ్రేస్ మెడికల్‌షాపును ఎమ్మెల్యే వై.వెంక టరామిరెడ్డి గురువారం ప్రారం భించారు. మండలంలోని నెలగొం డ గ్రామానికి చెందిన పలకల శ్రీనివాసులు మెడికల్‌షాపు ఏర్పాటు చేశారు. వారి ఆహ్వానం మేరకు ఎమ్మె ల్యే మెడిక ల్‌షాపు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు పాటిల్ జయరామిరెడ్డి, కసాపురం సోమిరెడ్డి, గోవింద నాయక్, స్మార్ట్ ల్యాబ్ నిర్వాహకులు బి.విజయరావు, డాక్టర్ రమేష్, ఇమాం సాహెబ్, మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

# 8న జిల్లా కలెక్టర్ ముందు ఒక్క రోజు దీక్ష

## - ఎమ్మార్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి పిలుపు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

దేశంలో రాష్ట్రంలో మహిళలపై ఏదో ఒక చోట అత్యాచారాలు, హత్యలు, మానభంగాలు, వరకట్న వేదింపులు జరుగుతూనే ఉన్నాయని, ఈ అరాచకాలకు నిరసనగా ఒక్క రోజు దీక్ష పడుతున్నట్లు ఎమ్మార్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి తెలిపారు. గురువారం ఆమె జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్ని చట్టాలు ఉన్నా మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు రక్షణగా నేనున్నానని చెప్పుకునే పాలకులు అధికారం వచ్చాక ఏమి జరిగినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, కళమండలి అధ్యక్షురాలు కృష్ణవేణి, కళాకారుల సంఘం నాయకులు ఎర్రిస్వామి, మరుగుజ్జుల సంఘం అధ్యక్షులు మద్దిలేటి, ఎమా ్మర్పిఎస్ రేకులకుంట రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ కాదు మెగా దగాకోర్ డిఎస్సీ

## - అప్రెంటీస్ విధానం రద్దు చేయాలి - 23వేలతో డిఎస్సీ ఇవ్వాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సంతోష్‌కుమార్ కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 15 లక్షలు పైగా నిరుద్యోగులు డిఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం చేసిందని ఇది డిఎస్సీ అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తిని మిగిల్చిందని 2019 ఎన్నికల ముందు మెగా డిఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్లుగా నిరుద్యోగులను ఆశ చూపించి మెగా మోసం చేశారని అంతే కాకుండా అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిలు సంతోష్‌కుమార్ కుళ్లాయిస్వామి అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని డిఎస్సీ నోటిఫికేషన్ ప్రతి ఏడాది విడుదల చేస్తామని మెగ ఆడిఎస్సీ ద్వారా 23వేల పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే వైసీపి అధికారంలోకి వచ్చాక గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్ విడు దల చేయలేదని, నిరుద్యోగులు ఐదేళ్లుగా ఐదు సంవత్సరాలుగా కోచింగ్ సెంటర్‌లో స్టడీ సర్కిల్‌లో తిరుగుతూ హాస్టల్‌లో ఉంటూ డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని, ఈ సమయంలో ఈ మినీ డిఎస్సీ ద్వారా అభ్యర్థులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని మెగా డిఎస్సీ ఇవ్వ కపోతే వైఎస్ఆర్ ప్రభు త్వం పత నం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేతలు

# అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి రెండో ఎపిసోడ్

## - ఆదివారం రాత్రి 9 గంటలకు, మీజీ తెలుగులో..

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానల్‌గా రాణిస్తున్న జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడి, సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్‌తో సూపర్ జోడి షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడి రెండో ఎ పిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో మా త్రమే. గత ఆ దివారం ప్రసారమైన సూపర్ జోడీ మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్‌తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అంధం, వినోదం, సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది. ఈ సెలబ్రిటీ డాన్స్ షో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టి బుల్లితెరపై సంచలనంగా మారింది. ఎవరీన్ యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్‌తోపాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. వినోదభరితంగా సాగిన మొదటి ఎపిసోడ్‌లో నలుగురు డైనమిక్ సెలబ్రిటీ జోడిలు మేఘన -మహేష్, శ్రీసత్య, సంకేత్, మున్నా-హర్షల, కరమ్ డాలీ తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యంలో ముంచెత్తిన ఈ జోడిల ఆకట్టుకునే ప్రదర్శనలు సూపర్ జోడి షో రానున్న ఎపిసోడ్‌లకి ప్రతీకగా నిలిచాయి. టాలీ వుడ్ హీరో సందీప్‌కిషన్ భాగం కానున్న సూపర్ జోడి రెండో ఎపిసోడ్‌ను చూసేందుకు మీరు సిద్ధం కండి..!



సూపర్ జోడి రెండో ఎపిసోడ్ ఇమేజ్

# శింగనమల నియోజకవర్గంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు ఇంటిగ్రేట్ శిక్షణ తరగతులు

## - తెలుగు మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి టి.స్వప్న

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గురువారం ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు యల్లనూరు మండలాల్లో టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నర్సా నాయుడు ఆధ్వర్యంలో క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లకు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యుల సూచనతో ఈ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.. సింగనమల నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు వైసీపీ ప్రభు త్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపిని బలోపేతం చేయాలన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్టులో తమ పేర్లు ఉన్నాయో లేదో సరి చూసుకోవాలన్నారు. వాటిని నిశిత ంగా పరిశీలించాలని అక్రమాలు ఏవై నా ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఐక్యమత్యంతో పనిచేసి శింగనమల నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమ ంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించాలని అందుకు అనుగుణంగా టిడిపి శ్రేణులు అందరూ కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికా రంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్త టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలుగు మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి టి.స్వప్న

### రెండు మండలాలకు ఒక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రతి రెండు మండలాలకు ఒక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని డిసిఓ ఆఫీస్‌లో వినతిపత్రాన్ని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురంజిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ప్రతి సంవత్సరం అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రవేశాల క ఒరకు నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ప్రతి ఏడాది దరిదాపుగా 12,000 మందికిపైగా అప్లై చేయడం జరుగుతూ ఉంటుంది. కేవలం ఇందులో 1200 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంటే అప్లై చేసిన 100 శాతం మందిలో 10 శాతం మందికి మాత్రమే ప్రవేశాలు కల్పిస్తూ మిగిలిన విద్యార్థులకు ఒకరకంగా అన్యాయమే జరుగుతుందని చెప్పాలి. ఇది కరువు ప్రాంతం క ఆవడంతో కార్పొరేట్‌ప్రైవేట్ కళాశాలలో లక్షల రూపాయలు ఓసి తల్లిదండ్రులు పిల్లల్ని చదివించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర కార్యదర్శి కె.సాయికిరణ్, నగర కమిటీ సభ్యులు చైతన్య, అమర్, బాలుపోతన్న, భరత్, పాల్గొనడం జరిగింది.

### జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం..వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మీ అందరి దీవెనలతో మరో సారి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుం దామని నియోజకవర్గం సమన్వయకర్త ఎం.వీరాంజనే యులు అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందించిన జగనన్నని మరోసారి ముఖ్యమం త్రిని చేసుకుందామని అనంతపురం పార్లమెంటు సమన్వయకర్త శంకర్ నారాయణ,నియోజకవర్గం సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు కార్యకర్తలను ప్రజలను కోరారు.గురువారం బుక్కరాయసముద్రం మండలంలోని నీలాం పల్లి, జంతులూరు, కొర్రపాడు, నీలారెడ్డిపల్లి, రోటరీపురం, రెడ్డిపల్లి, అమ్మ వారిపేట, రేకులకుంట ,దయ్యాల కుంటపల్లి, వెంకటాపు రం, చెన్నం పల్లి, బొమ్మలాటపల్లి, సంజీపురం,కెకెఅగ్రహారం,గ్రామాల్లో వీరాంజనేయులతో పాటు ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించారు. ముందుగా నీలాం పల్లి గ్రామంలోని శ్రీ నాగలింగేశ్వరస్వామి దర్శించుకొని గ్రామంలో పర్యటించారు.గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనమీద నమ్మకంతో నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని మీ ఆశీస్సులతో గెలిపించాలని విన్నవించుకున్నారు. సమన్వయంతో అందరిని కలుపుకొని నియోజక వర్గం అభివృద్ధి కొరకు అందరికి అందుబాటులో ఉంటూ నా వంతు కృషిచే స్తానని తెలిపారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి మేలు జరిగిందన్నారు.మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితిరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో పర్యటిస్తున్న నాయకులు

### ఉపాధ్యాయ వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్న ప్రభుత్వం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గురువారం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ ఎదు రుగా ధర్నా కార్యక్రమాన్ని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు విచ్చేసి ప్రసంగిస్తూ దశాబ్దాల క్రితం ఏర్పడిన మున్సిపల్ పాఠశాలలో మున్సిపల్ విద్యా వ్యవస్థ ఈ ప్రభు త్వ కాలంలో విద్యాశాఖలో విలీనం చేసినప్పటికీ తద్వారా ఏర్పడిన ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకపోగా నూతన సమస్యలు ఉత్పన్నమై మున్సి పల్ విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేసేలా చర్యలు ఉన్నాయని ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో అనేక సార్లు వినతిపత్రాలు అందించినా స్పందించ లేదన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘురాంరెడ్డి, గౌరవాధ్యక్షులు డి.ప్రభాకర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రాయల్ వెంకటేష్, ఎన్.సిరాజుద్దీన్, గౌరవ సలహాదా రు బి.వెంకటేషులు, పూర్వ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, ఉపాధ్యక్షులు బొమ్మయ్య, భాస్కర్, బాబాఫకృద్దీన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

### జయహో బిసి సభను జయప్రదం చేయండి..

ఆత్మకూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఈ నెల 3వ తేదిన నిర్వహిస్తున్న బి సి జయహో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల కేంద్రంలో 3వ తేదిన నిర్వహిస్తున్న జయహో బీసీ కార్యక్రమాన్ని బీసీ సోదరులు, సోదరిమణులు, తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కందుల ఓబుళపతి,రాజా రమేష్,అక్కులప్ప,రాందాసు తదితరులు పాల్గొన్నారు.



'సమావేశంలో మాట్లాత్తున్న తెదేపా నాయకులు

### బాల్య వివాహాల గురించి కెజిబివి స్కూల్‌లో ఆర్డిటి కళాకారులచే అవగాహన కార్యక్రమం


కూడేరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

.స్థానిక మండల కేంద్రంలోని కూడేరు కెజిబివి పాఠశాలలో ఆర్‌డిటి సంస్థ వారిచే కళాకారులకి బాల్య వివాహ అవగాహన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలపై పాటలు రూపంలో నాటక రూపంలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అలాగే కూడేరు బస్టాండ్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఆవరణంలో డ్రంక్ డ్రైవ్ వీటిపైన కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాంసంగ్ పరంజ్యోతి, ఎస్టీఎల్, ఉరవకొండ ఏరియా టీం లీడర్ నల్లపరెడ్డి, పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐ రామానాయుడు, హెడ్‌కానిస్టేబుల్ మధు, అశోక్, నాగరాజు ప్రజలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆర్డిటి కళాకారులు

సిమెంట్ పోలన్నలు పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో వారికి గ్రామస్తులు మంగళ హారతులతో, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. దాదాపు 500 కుటుంబాలకు వస్త్రాలను పంపిణీ చేసినట్లు వారు తె లిపారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రజల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసి మాజీ ఎంపిపి ఇస్మాయిల్, కొండకమర్ల రవూఫ్, వడ్డే సంఘం ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, ఇందుకూరుపల్లి ఉత్తన్న, ఎర్రవంకపల్లి గంగులప్ప, వలిపి వెంకటరమణ, మల్కాపురం చిన్న వెంకటరమణ, అనంతపురం పుల్లప్ప, సాయి, వెంకటనారాయణపల్లి, గ్రామస్తులు విడగొట్టు వెంకటస్వామి, రేపన్న, చిన్న రంగప్ప, నాగముని, గోవిందు, నాగరాజు, రమణప్ప, లక్ష్మీనారాయణ, రంగస్వామి, ఆంజినేయులు, సోమశేఖర్, చలపతి తదితరులు పాల్గొన్నారు.



వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

### టిడిపి బలోపేతమే లక్ష్యంగా దళవాయి కుటుంబం విస్తృత పర్యటన

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా దళవాయి కుటుంబ సభ్యులు విస్తృతంగా పర్యటిస్తునానరు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు సూచనలతో సత్యసాయి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అమడగూరు మండలం తుమ్మ ల గ్రామ పంచాయితీ వెంకటనారాయ ణపల్లిలో గురువారం టిడిపి నేతలు దళవాయి వెంకటనారాయణ,

### కంబదూరులో పిచ్చికుక్క వీర విహారం

కంబదూరు, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పలు వీధుల్లో గురువారం పిచ్చి కుక్క వీర విహారం చేసింది. ఒకే రోజు పిచ్చికుక్క పది మందికి పైగా దాడిచేసి గాయపరిచింది. కుక్క కాటుకు గురైన వారికి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సిబ్బంది ప్రత్యేక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా గాయపడిన వారిని కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# సర్వసభ్య సమావేశంలో సమస్యలపై చర్చేది...?

ఆత్మకూరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది.పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు రాక,వచ్చిన వారితోనే సమావేశాన్ని తూ తూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం పలువురిని విస్మయానికి గురి చేసింది. సమావేశానికి ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు పూర్తి స్థాయిలో కాకపోవడంతో ప్రజా సమస్యలను వివరించే వారు లేరని,అధి కారులు ఆడిందే ఆట-పాడిందే పాటగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల కాలంలో మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి, జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు.సర్వసభ్య సమావేశంలో కొందరు అధికారులు మాత్రమే సమావేశంలో పాల్గొన్ని వారు మాత్రమే నామా మాత్రంగా వివరాలు చెప్పుకొని గంటల వ్యవధిలోనే సమావేశం ముగించుకుంటున్న పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి.

ఇప్పటి వరకు జరిగిన సర్వ సభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు అవి అమలు అయిన తీరు ఎవరికి తెలి య వు,ఈ సమావేశంలో సమస్యలపై చర్చకు దారి తీసే నాయకులే మం డలంలో కరువయ్యారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మండలంలోని అభివృద్ధి నిధుల గురి ంచి సర్పంచులు అడిగే ప్రస్తావన లేదు. దీంతో మండలంలో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో ఎవరికి తెలిసే పరిస్థితి లేదు. కాబట్టి ఇప్పటికైనా మండల సర్వసభ్య సమావేశాన్ని పటిష్టంగా ఏర్పాటు చేసి మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న తీరు,వాటి అభివృద్ధి, వచ్చిన నిధులుపై సమగ్రమైనా చర్చ జరగాలని మండల ప్రజలు కోరుకుం టున్నారు.

# సమిష్టిగా పనిచేద్దాం..సమర శంఖం పూరిద్దాం

## - జనసేన అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన టిడిపి నాయకులు సమిష్టిగా పనిచేసి సమర శంఖాన్ని పూరించాలని జనసేన పార్టీ అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ డివిజన్ స్థాయి నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని పలు డివిజన్ల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలను తీసుకెళ్లడంతో పాటు జనసేన, టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అన్ని విధాలుగా జనసేన అండగా వుంటుందని భరోసా కల్పించారు. అన్ని వేళలా తాను అందుబాటులో వుంటానని ఎన్నికల్లో జనసేన, టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు కిరణ్‌కుమార్, అవుకు విజయ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెం కటేష్, హుస్సేన్, అఖిల భారత చిరంజీవి యువత అధ్య క్షులు ఎవి చలపతి, నాయకులు రహీం బాష, ఆకుల అశోక్, తిమ్మప్ప, రాము, నాగరాజు, చంద్ర, బోయ చంద్రశేఖర్, వీర మహి ళలు లలిత, అరుణ, అంజలి, వర్షిత, సాదిక్, షెక్ష, హరి, సాదిక్, తది తరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిసి వరుణ్

# నకిలీ ఓట్లతో మరొక్కసారి అందలం ఎక్కాలని చూస్తున్న ఎమ్మెల్యే అనంత

## - అర్బన్ నియోజకవర్గంలో నకిలీ ఓట్లకు కొదవేలేదు

## - జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 18వ రోజు గురువారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 23వ డివిజన్ విన్సెంట్ ఫెర్రర్ కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతపురం ఎమ్మెల్యే అధికార దాహంతో అవినీతికి పాల్పడుతూ నకిలీ ఓట్లను అధికారం అడ్డుపెట్టుకుని విచ్చల విడిగా సృష్టించాడని ఇక్కడ డివిజన్‌లో ప్రజలకు మేము జనసేన, టిడిపి సానుభూతి పరులమని మా ఓట్లను తీసేశా రని సచివాలయాల చుట్టూ తిరిగి అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా మా ఓట్లను ఎక్కించలేదన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈ సారి ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూస్తాడని గ్రహించి అవినీతి మార్గంలో నకిలీ ఓట్లను దాదాపు 20 వేల వరకు ఎక్కించుకున్నాడని అయినప్పటికి అర్బన్ ప్రజలు ఈ సారి వైకాపా అవినీతి పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని ఖచ్చితంగా ఈ సారి జనసేన, టిడిపి ఉమ్మడి పార్టీలకు ఓటు ఎస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు ఇక్కడ స్థానికంగా మురుగు కాలువలు, మంచినీటి, వీది దీపాల సమస్యలు ప్రధానంగా వున్నాయన్నారు. ఈ కార్య క్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



స్థానిక మహిళలతో మాట్లాడుతున్న జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

# రజకుల మూల పురుషుడు మడేలు మాచయ్యకు ఆలయం నిర్మిస్తాం

## - రాష్ట్రానికి పట్టిన మైలును కడిగేద్దాం రండి - ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపు

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో

రజకుల మూల పురుషుడైన మడేలు మాచయ్యకు ఆలయం నిర్మిస్తామని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. అనంతపురంలోని తన నివాసంలో మడేలు మాచయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రజక సోదరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రీరామ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ..ప్రతికులంలో గొప్పగా బ్రతికి, వారి కోసం పోరాడిన వారిని దేవునిగా కొలుస్తామన్నారు. అలాగే ఈ నాటి రజకుల కులం వారి మూల పురుషుడు మడేలు మాచయ్య అని శ్రీరామ్ అన్నారు. మాచయ్య తన రజక వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ, రాజు గర్వాన్ని అణచిన వీరభక్తుడని కొనియా డారు. పరమశివుని అవతారమూర్తిగా మాచయ్యను బసవేశ్వరుడు కీర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. అతని పోరాటం స్ఫూర్తి, క ఉల ధర్మాన్ని పాటించిన మాచయ్య ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాడని అన్నారు. అంతటి గొప్ప వ్యక్తి జయంతి కార్యక్రమంలో పాలొన్నందుకు సంతోషంగా ఉంద న్నారు. రజకుల ఆరాధ్యంగా భావి ంచే మాచయ్యకు ఆలయం నిర్మిం చాలని కోరారని, దానిని కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. గత కొన్నేళ్లుగా టిడిపికి అండగా నిలుస్తున్న రజకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మరో రెండు నెలలపాటు మన పోరా టాన్ని మరింత పెంచాలన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన మైలును వదిలించడంలో రజకులు కూడా తమదైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.



మడేలు మాచయ్య జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

# దక్షిణ భారత సైన్సు ఫెయిర్‌లో ప్రతిభ చాటిన అనంత విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

విజయవాడలో జరుగుచున్న దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో అనంతపురం జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు విశ్వేశ్వరయ్య మ్యూజియంలో రాష్ట్ర విద్యాశాఖ నిర్వహిస్తోన్న దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనానరు. ఆఖరి రోజు ప్రకటించిన రాష్ట్రస్థాయి విజేతలలో అనంతపురం జిల్లాకు చెందిన నాలుగు ప్రాజెక్టులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎస్.బెన్నీ, కె.మహేంర్ధరెడ్డి, గైడ్ టీచర్ శ్యామ్యూల్‌ప్రతాప్ సహాయంతో తయారు చేసిన కవచ్, రైల్వే లైట్స్ విత్ బ్లూటూత్ అన్న ప్రాజెక్టుకు గ్రూప్ విభాగంలోనూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కసాపురం 9వ తరగతికి చెందిన ఎస్.హేమాసాగర్ తన గైడ్ టీచర్ నారాయణ సహాయంతో తయారు చేసిన జియోమెట్రి డ్రైవ్ ఎకో టాయిలెట్ అన్న ప్రాజెక్టుకు వ్యక్తిగత విభాగంలో నాల్గవ స్థానం గెలిచి జిల్లా సత్తా చాటారు. ప్రతిష్టాత్మక దక్షిణ భారత సైన్స్ ఫైర్‌లో అనంత పురం జిల్లా నుంచి పాల్గొన్న నాలుగు ప్రాజెక్టులలో రెండు ప్రాజెక్టులు విజేతలుగా నిలవడం ఆనందదాయకమని విజేతలను ఇన్‌చార్జ్ డిఇఓ వి.నాగరాజు, విజేతలను, గైడ్ టీచర్స్‌ను, ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు అభినందించారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొన్న సుమారు 185 ప్రాజెక్టులలో రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచిన 12 ప్రాజెక్టులలో మన జిల్లావి రెండు ఉండడం గర్వకారణమని జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ తెలిపారు.





విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

# కార్మిక ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న గొట్టుముక్కల రఘురామరాజు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఉద్యోగ కార్మికుల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు అన్నారు. గుఏరువారం చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర అనంతపురం నగరంలోకి ప్రవేశి ంచిన సంద ర్భంగా అనంతపురంనగరంలో పాత ఊరు వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఎదుట పెద్ద ఎత్తున కారి ్మకుల బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మె ల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తనయుడు మధుకర్ చౌదరి హాజర్యారు. ఈ సందర్భంగా టిఎన్టఇయుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం, వైకాపా పాలనలో ఉద్యోగులు, కార్మికులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలుగా తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, టిఎన్టఇయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచ్చెపు వడ్డే వెంకటేష్, జోన్-5 కోఆర్డినేటర్ అశోక్ కుమార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కుమార్, టిఎన్‌టియుసి నగర అధ్యక్షులు పూల బాషా, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, రాష్ట్ర నాయకులు సబ్బతి పరమేశ్వ రరావు, పరుచూరి ప్రసాద్, నరసింహా యాదవ్, నాగోతి శివాజీ, లింగంపల్లి మోహన్‌రావు, సూర్యప్రకాష్, నిట్టూరు శివా జీ, శిరివాటి వన్నూరు, బాబయ్య, ముత్యాలు, ముబా రక్, అక్కమ్మ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

KARANAM SAHERA KAREEM (OLD NAME) W/O SUNKARA MAHABOOB BASHA RAILWAY QUARTER NO 129A NEAR RAILWAY HOSPITAL HINDUPUR 515201 SRI SATYASAI(DIST) ANDHRA PRADESH. CHANGING MY NAME FROM KARANAM SAHERA KAREEM(OLD NAME)TO **SAHERA KARANAM** (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED AS **SAHERA KARANAM** FOR ALL PURPOSES.

**పబ్లిక్ నోటీస్**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిస్టర్ నెం. ABC.CS/006/2015

H.O:ABCCS Endowment Commissionerate Campus Gollapudi, Vijayawada-521225, PH:0866-6650307

B.O:ABCCS, #3-105, Ground Floor, 2nd Road, Georgepet, ANANTHAPURAMU - 515 001, Ph: 08554-224742

[illegible]

| క్ర.సం. | పేరు | ప్రోపర్టీ వివరములు |
|---|---|---|
| 1. | Janthaluru Virupaksha Prabhakar S/o J.Chandra Sekhar Rao GL No. 88948 Mobile : 88861 98098 | An extent of 121.00 sq. Yards of residential building along with RCC roofed ground floor building situated at Sy.No. 212/1, D.No.3-538, Ward no.3, Somanath Nagar, Near by Tapovanam Circle, Narayanapuram Gram Polam andPanchayat area, Anantapur. Assessment No. 2115, Value Rs. 42.23 Lakhs |
| 2. | Paranandi Seshappa S/o Paranandhi Naga Bhushanaiah Gl.No.75723 5-92,Kakkalapalli Colony, KLD Road, Anantapur Mobile : 91608 36864 | An extent of open site measuring A.C.5.92 cents (Sri Lakshmi Gayathri Dairy Farm) situated at Sy.No.291-1, Near Narpala Road, Chennampalli Gram Polam and Panchayat area Anantapur Mandal, Anantapur Dist Value Rs. 59.20 Lakhs |

అనంతపురము

తేది : 01-02-2024

సం/- పి. బిందు

బ్రాంచి మేనేజర్,

9849874742, 9281029472

# చంద్రన్నతోనే రాష్ట్ర పురోగాభివృద్ధి సాధ్యం

## - ముగిసిన చంద్రన్న కార్మిక బస్సు యాత్ర - యువ నాయకుడు వైకుంఠం మధుకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర పురోగాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు ఆలోచించి ఓటు వేయా లని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి కుమారుడు వైకుంఠం మధుకర్‌చౌదరి పేర్కొన్నారు. గురువారం టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో చంద్రన్న చైతన్య బస్సు యాత్ర బహిరంగ సభ లో ముఖ్య అతిది :గా వైకుంఠం మధుకర్‌చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు వైకాపా ప్రభుత్వం మోసగించిందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకుందామని, రాష్ట్ర భవిష్యత్తు బంగారు భవిష్ యత్తు చేసుకుందామన్నారు. రాష్ట్రంలో అరాచకం తాండవిస్తోందని, ప్రజ లపై అన్ని రకాల పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నారని, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సామాన్య ప్రజలు బతకడం భారంగా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని మట్టి కల్పించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర టిఎన్‌టియుసి అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు, తలారి ఆదినారాయణ, సరిపూటి రమణ, గుర్రం నాగభూషణ, కుంచపు వెంకటేష్, దేవళ్ల మురలీ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైకుంఠం మధుకర్ చౌదరి

### ఈ నెల 3 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

డా.బిఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, అధ్యయన కేంద్రం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అనంతపురంలో డిగ్రీ మ ఒదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ తరగతులు ఫిబ్రవరి 4 ఉదయం 09 గంటల నుంచి ప్రారంభమవనని అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎ.శేషారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 7 3 8 2 2 9 6 0 2 నం సంప్రదించవలసినదిగా కోరారు.

# శేఖర్ కమ్ముల దర్శకత్వంలో...



అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అద్భుతమైన చిత్రాలను రూపొందించటంలో మంచి పేరుతెచ్చుకున్న సెన్సి బుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల ప్రస్తుతం సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జునతో మల్టీస్టారర్ చేస్తున్నారు. నారాయణ్ దాస్ కె.నారంగ్ ఆశీస్సు లతో శ్రీ వెంకటేశ్వరసినిమాస్ ఎల్‌ఎల్‌పి (ఏషియన్‌గ్రూప్ యూనిట్) బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ప్రొడక్షన్ హౌస్ తమ కొత్త చిత్రాన్ని ప్రకటించింది.. నాగచైతన్య , సాయిపల్లవితో క్లాసిక్ లవ్‌స్టోరీ ప్రస్తుతం జరుగుతునన డిఎన్‌ఎస్ తర్వాత ఈ మాగ్నమ్ ఓపస్ మూవీ ఎస్వీసిఎల్‌ఎల్‌పితో శేఖర్ కమ్ముల థర్‌నడ కొలాబరేషన్ శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. ఈ కొత్త చిత్రం లార్జర్ దేన్ లైఫ్‌గా ఉండబోతోంది.. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.

# రామ్‌చరణ్ తదుపరి చిత్రం సంగతులు



గ్లోబల్ స్టార్‌రామ్‌చరణ్.. బుచ్చిబాబు సాన, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ పాన్‌ఇండియా ఫిల్మ్ ఆర్‌సి 16 అత్యంత భారీ బడ్జెట్ భారీస్థాయిలో వెంకట సతీష్‌ను ఎమ్మెల్యే నిర్మించున్నారని తెలిపారు. గ్లోబల్ స్టార్‌డమ్ తన తదుపి చిత్రం ఆర్‌సి 16 కోసం ఉప్పెన లాంటి బ్లాక్‌బస్టర్ డెబ్యూ యంగ్ టాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానతో జతకట్ట నున్నారని అన్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది.

# హర్షచెముడు 'సుందరం మాస్టర్' రెడీ



ఆర్ టి టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాలపై మాస్‌మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్నచిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు.. అల్‌రెడీ ఇది వరకు వదిలిన కంటెంట్ అందరిలోనూ ఆసక్తికల్గించింది.. ఒక గ్రామంలో కష్టపడే ఉపాధ్యాయుడి చుట్టూ సుందరం మాస్టర్ కథ ఉంటుంది. మిర్యాల మెట్ల అనే మార్యూల గ్రామంలో ఇంగ్లీషు టీచర్‌గా సుందరం వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని వయసులవారు ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా నమోదుచేసుకుంటారు. సుందరం మాస్టారు వాళ్లందరికీ భాషని ఎలా బోధిస్తారనే దాన్ని వినోదాత్మక చిత్రంగా రూపొందించారు. ఈచిత్రాన్ని ఈనెల 23న విడుదల చేయనున్నట్టు గురువారం ప్రకటించారు. నూతన దర్శకుడు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మిర్యాలమిట్ట విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కామెడీ డ్రామా. మాస్ మహారాజ్ రవితేజ ఈచిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈచిత్రానికి మంచి బజ్ ఏర్పడింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.






న్యూ ఫొటో లుక్: ప్రియాంక జవాల్కర్

# 'బిగ్‌బాస్' అమర్‌దీప్, సుప్రిత జంటగా...

బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్‌చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా నూతన చిత్రం ప్రారంభమైంది.. మహర్షి కూండ్ల సమర్పణలో ఎం3 మీడియా బ్యానర్‌పై మహా మూవీస్‌తో కలిసి ప్రొడక్షన్ నెంబ 2గా మహేంద్ర నాథ్ కూండ్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గురువారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్ ఇచ్చారు. ఏఎం రత్నం కెమెరా స్విచ్చాన్‌చేశారు.. వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మహేంద్రనాద్ కూండ్ల మట్లాడారు.. ఎం.3 బ్యానర్‌పై ప్రొడక్షన్



నెంబ2గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.,. అమర్‌దఈప్ చౌదరి, సుప్రిత జంటగా నటి స్తున్నారని తెలిపారు. ఇండియన్ సినిమాలో ఇంతవరకు ఎవరూ టచ్ చేయని పాయింట్ అన్నారు.. ఈచిత్రాన్ని మా దర్శకుడు ఎలా తీస్తాడు?.. సినిమా ఎలా ఉంటుంది? తర్వాత మాట్లాడతామని, కానీ సినిమా మాత్రం చాలా కొత్త పాయింట్‌తో ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ, మా లాంటి కొత్తవాళ్లని ఎం3 మీడియా ఎంతో ప్రోత్సహించిం దన్నారు. ఇంకా మాలాంటి కొత్తవాళ్లని, యంగ్ టాలెంట్ ఉన్నవాళ్లని ఎంకరేజ్ చేస్తూనే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో అమర్ చౌదరి, సుప్రిత, సీనియర్ హీరోయిన్ తేజస్వి, గౌతమ్ కృష్ణ, సురేఖావాణి, కమెడియన్ రఘు, నటుడు, దర్శకఉడు తల్లాడ సాయికృష్ణ తదితరులు మాట్లాడారు.

# రొమాంటిక్ కామెడీతో 'మిస్ పర్ఫెక్ట్'

బిగ్‌బాస్ ఫేమ్ అభిజిత్ నటించిన వెబ్ సిరీస్ మిస్ పర్ఫెక్ట్ .. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీరోల్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈ సందర్భంగా ఈసిరీస్ హైలెట్స్‌ను హీరో అభిజీత్ అందించారు.. మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లోతాను రోహిత్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నానని తెలిపారు. చాలా లేజీ పర్సన్‌గా కన్పిస్తానని, జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బుకోసం ఉద్యోగం చేస్తుంటాడు కానీ, అదీ సీరియస్‌గా తీసుకోడని తెలిపారు. రోహిత్‌కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయటం అనానరు. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడని అన్నారు. రియల్ లైఫ్‌లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్‌ను చాలా మందిని చూశానని, నా ఫ్రెండ్స్ కూడ అలాంటి వాళ్లు ఉన్నారని తెలిపారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక .. బయటకు



వచ్చిన బిజినెస్‌తో రిస్క్ చేయలేక ఈ సంఘర్షణలో ఉండిపోతారని అన్నారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకంటే అది 30-36 ఇయర్స్‌లోనే చేయాలన్నారు. 40 దాటిన తర్వాత రిస్క్ చేయాలన్నాచేయలేరన్నారు. అపుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. నా రియల్ లైఫ్‌లో రోహిత్ తో కొంత పోల్చుకుంటూ గానీ, యాక్టర్‌గా నా కెరీర్ విషయంలో మాత్రం సీరియస్‌గా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. కార్యక్రమంలో నటి లావణ్య త్రిపాటి తదితరులు మాట్లాడారు.

# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'కు విజయ్ దేవకొండ అభినందన

సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేజి బ్యాండును జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్‌మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈచిత్రం ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా బిగ్ టికెట్ రిలీజ్‌ను స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతులమీదుగా నిర్వహించారు.. ఈ




సినిమాను చూసిన ఆయన చాలా బాగుందంటూ అభిందనలు తెలిపారు. ఇదొక స్పెషల్ మూవీ అని, తప్పకుండా ఘనవిజయం సాధిస్తుందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, బిగ్‌టికెల్ లాంచ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి సినిమా ప్రమోషన్‌లో భాగమవటం హ్యాపీగా ఉందన్నారు. ఈసినిమా టీజర్ దగ్గర నుంచి ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ వచ్చిందన్నారు. ఈ మూవీ టీంలోని ప్రతి ఒక్కరూ నాకు దగ్గరి వాళ్లన్నారు.

**గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్.. సీనియర్ నటుడు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రలు పోషించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై , రవికస్తూరి ఈసినిమాను నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఫిబ్రరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ , ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. సినిమా రిలీజ్ సందర్భంగా హీరో గీతాసింగ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

ఇదొక యూనిక్ స్టోరీ.. రెగ్యులర్‌గా కాకుండా డిఫరెంట్‌గా చేయాలని ప్రయత్నించాం.. హీరో లూజర్ నుంచి విన్నర్‌గా ఎలా మారాడు.. అనేది ఆసక్తికరంగా ఉంటుంది. దీనిలో భాగంగా ఉండే టాస్కులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.. డైరెక్టర్ దయానంద్ మా

## గొప్ప హిట్ అవుతుంది.



తమ్ముడు కావటంతో స్క్రిప్టు విషయంలో ఇద్దరం బాగా డిస్కస్ చేసుకునే వాళ్లం.. మేమిద్దం కలసిచాలా షార్ట్‌ఫిల్మ్ చేశాం... తమ్ముడు స్టోరీ రాస్తే నేను యాక్ట్ చేసే వాడిని. అలా మా ఇద్దరి మధ్య మంచి బాండింగ్‌తోపాటు సింక్ ఉడేద.. ఈసినిమా విషయంలో మాకు ఆ ఎక్స్‌పీరియన్స్ బాగా ఉపయోగపడింది. రియల్ టైం సైకలాజికల్‌గా సాగే ఈసినిమాతో ప్రేక్షకులు గేమ్ వర్ల్డ్‌లోకి వెళ్లిపోతారు.. యాక్షన్ సీక్వెన్స్‌లు కూడ చాలా కొత్తగాఉంటాయి.. నేహా సోలంకి, నాకు మధ్య ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది.. ఆమె కూడా ఇందులో కీరోల్ చేసింది.. సీనియర్ ఆర్టిస్టులు మధుబాల గారు, శుభలేఖ సుధాకర్, ఆదిత్యమీనన్ వంటివార్లు ఇందులో నటించటం సినిమా నెక్ట్స్ లెవల్‌కు వెళ్లింది.. మధుబాల గారు ఇప్పటివరకు కన్పించని కొత్త క్యారెక్టర్‌లో కన్పిసానతరు. ఇందులో క్రేజీ బ్యాక్ స్టోరీ ఉంటుంది.. ప్రేక్షకరులు ఎవరూ ఊహించలేరు అనేతంగా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారు గ్రేషేడ్‌లో కన్పిస్తారు.. శుభలేఖ సుధాకర్‌గారు మా తాత పాత్రలో ఇన్‌స్పైరింగ్ చేయనున్నారు.గత మూడు రోజులుగా వేస్తున్న ప్రీమియర్స్‌కు మంచి స్పందన వస్తోంది.. యంగ్ ఏజ్ నుంచి

# 'మార్కెట్ మహాలక్ష్మి' పోస్టర్

కేరింత..మూవీ ఫేమ్ హీరో పార్వతీశం, నూతన పరిచయం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్నచిత్రం మార్కెట్ మహాలక్ష్మి... వీఎస్ ముఖేష్ యువ దర్శకత్వంలో , ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు నిర్మించారు. బీ2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈచిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ నటించారు. ఈమూవీ కాన్సెప్ట్ పోస్టర్‌ను దర్శకుడు, రైటర్ బీవీఎస్ రవి ట్విట్టర్ ద్వారా డిజిటల్ లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతగంలో



హీరో పార్వతీశం తన మూవీస్‌లో ప్రేక్షకులను అలరించారని తెలిపారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాని టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. దర్శకుడు వీఎస్ ముఖేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీకి కొత్తవాళ్లు ఎవరు వచ్చినా మొదటగా వెల్కమ్ చెప్పి ప్రోత్స హించేవారిలో బీవీఎస్ రవిగారు ఒకరు అని అనానసరు. మా కాన్సెప్ట్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేయమని అడగ్గానే, ఓకే చెపఇ్ప మా టీమ్‌కు బ్లెస్సెస్ చెప్పినందుకు చాలా సంతోషం అన్నారు.